అర్జీలకు తక్షణ పరిష్కారం చూపాలి

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రజల నుంచి స్వీకరించిన అర్జీలకు తక్షణం పిరిష్కారం చూపడం ద్వారా అర్జీదారుల సంతప్తి చెందుతారని కలెక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. స్థానిక కలెక్టరేట్‌లో జాయింట్ కలెక్టరు తేజ్ భరత్, సహాయ కలెక్టరు యస్వంత కుమార్, ఇతర అధికారులతో కలసి సోమవారం అర్జీలను స్వీకరించారు. ఈ రోజు స్పందనలో 89 అర్జీలు రాగా 81 ఆన్ లైన్ ద్వారా 8 ఆఫ్ లైన్ ద్వారా స్వీకరించినట్టు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టరు మాధవీలత మాట్లాడుతూ ప్రజా పరిష్కారానికి రాష్ట్ర ముఖ్యమంత్రి అత్యంత ప్రాధాన్యత నిస్తూ 1902 జెకెసి ద్వారా స్వయంగా స్వీకరిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎన్.తేజ్ భరత్, సహాయ కలెక్టర్ యస్వంత్ కుమార్, డిఆర్ఒ జి.నరసింహులు, టూరిజం ఆర్‌డి వి.స్వామినాయుడు పాల్గొన్నారు.

జలకళకు ప్రోత్సాహం నిల్

- శాశ్వత ప్రయోజనాలకు మంగళం
- సూక్ష్మ, యాంత్రికతపై అనాసక్తి
- నిరాశ పరుస్తున్న ప్రభుత్వ విధానాలు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలు రైతులను ఊరించి.. ఉసూరు మనిపిస్తోంది. తమది రైతు ప్రభుత్వం అంటూ ఓపు గొప్పలు చెబుతూనే మరో వైపు శాశ్వత ప్రయోనాలు కల్పించే పథకాలకు మంగళం పలికింది. వ్యవసాయ యాంత్రీకరణలో కీలక భూమిక పోషించే యంత్ర పరికరాల పంపిణీ మొక్కుబడిగా సాగుతోంది. 2019 అనంతరం రెండేళ్లు బ్రేక్ పడింది. గతేడాది నుంచి ఎట్టకేలకు ప్రారంభమైంది. సూక్ష్మసేద్య పరికరాలు అందించే పథకాలకూ అదే దుస్థితి ఏర్పడింది. ప్రతిఏటా వేల సంఖ్యలో బిందు, తుంపర సేద్య పరికరాలు గత ప్రభుత్వాలు రైతులకు అందించేవి. దీనివల్ల తక్కువ నీటితో ఎక్కువ విస్తీర్ణంలోని పంటలను సాగుచేసుకునే అవకాశం కలిగేది. అంతేకాక ఉద్యాన పంటల సాగు విస్తీర్ణం పెరిగేందుకు దోహదపడేది. ముఖ్యంగా వాణిజ్య పంటలు ఆయిల్‌పామ్, అరటి, జామ, కొబ్బరి, మామిడి, జీడిమామిడి, సీతాఫలం తదితర వాటికి బిందు సేద్యం అనువుగా ఉంటుంది. కానీ వైసిపి ప్రభుత్వం సూక్ష్మ వ్యవసాయ విధానాలకు మంగళం పలికింది. దీంతో ఉద్యాన పంటల రైతులకు ఇబ్బందులు తప్పటంలేదు.

సూక్ష్మ సేద్యం, జలకళలకు ప్రోత్సాహం కరువు

రైతు భరోసా పేరుతో పెట్టుబడి సాయం ఇస్తున్నామని గొప్పలు చెప్పుకుంటూ సన్న, చిన్నకారు రైతాంగానికి వినియోగపడే సూక్ష్మ సేద్యం, జలకళ వంటి పథకాలకు ప్రోత్సాహం కరువైంది. జలవనరులు అందుబాటులో లేని మెట్ట రైతులకు బోర్లు ఏర్పాటు చేసేందుకు ప్రకటించిన జల కళ పథకాన్ని అమలు చేయటంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైంది. నియోజకవర్గానికి ఒక రిగ్ బోరు ఏర్పాటు చేసి రైతులకు బోర్లు వేస్తామని ప్రకటించింది. నియోజవర్గానికి ఒక రిగ్గుకు బదులు ఒక బోరు పథకంగా పేరుమార్చి నీరుగార్చింది. ప్రస్తుతం ఆర్‌బికెల్లో రైతులు బిందు, తుంపర సేద్యం పరికరాల కోసం కంపెనీల వారీగా దరఖాస్తు చేసుకుంటున్నారు. వ్యవసాయ యాంత్రీకరణ పరికరాల కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఇలా రైతులు కీలకంగా భావించే జగనన్న జలకళ, తక్కువ నీటితో అధిక విస్తీర్ణంలో పంటలు పండించే సూక్ష్మవ్యవసాయ పరికరాలను అందించడంలేదని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కౌలు రైతులకు మొండిచేయి

జిల్లాలోని సాగు విస్తీర్ణంలో అత్యధిక భూమి కౌలు రైతులు సాగు చేస్తున్నారు. పంట రుణాలు మొదలుకొని, రైతు భరోసా తదితర పథకాలన్నింటిలోనూ పాలక ప్రభుత్వం మొండి చేయి చూపిస్తుందని రైతులు, రైతు సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. దశాబ్ధకాలంగా యాంత్రీకణ అనివార్యంగా మారింది. సాగు ప్రారంభం నుంచి కోత దశ వరకూ పలు రకాల పరికాల వినియోగం గణనీయంగా పెరిగింది. యంత్రాల వినియోగంతో తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణం సాగు చేసుకోవచ్చు. తక్కువ పెట్టుబడితో వ్యవసాయ పనులు పూర్తి చేసే అవకాశం ఉంటుంది. ఇలాంటి వ్యవసాయ యాంత్రీకణ ఉపకరణాలైన ట్రాక్టర్లు, వీడర్లు, కలుపుతీసే యంత్రాలు, నాట్లు వేసే యంత్రాలు, స్ప్రేయర్లు, హార్వెస్టింగ్ యంత్రాలు తదితర పరికాలను ఏటా పంపిణీ చేయాలని రైతులు కోరుతున్నారు.

గ్రూపులకు యంత్ర పరికరాల అందజేత

వైయస్ఆర్ యంత్రసేవ పథకం మెగా మేళా 2.0లో భాగంగా జిల్లాలో 166 సిహెచ్‌సి గ్రూపులకు యంత్ర పరికరాలు అందజేశాము. 103 ట్రాక్టర్లు 15 హార్స్‌పవర్ గల 15 వ్యవసాయ యంత్ర పరికరాలు లబ్ధిదారులకు పంపిణీ చేశాము. ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసింది. రైతులకున్ని రకాల సేవలు ఆర్‌బికెల్లో అందుబాటులో ఉంటున్నాయి.

-ఎస్.మాధవరావు జిల్లా వ్యవసాయ అధికారి.

బిజెపి పాలనలో చరిత్రపై దాడి

ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం చరిత్రపై దాడిని తీవ్రతరం చేసిందని దానిలో భాగంగానే ఆర్‌ఎస్‌ఎస్ భావజాల ప్రతికూల పాఠ్యాంశాలను తొలగిస్తుందని ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు తెలిపారు. రాజమహేంద్రి ఆలోచన వేదిక, యుటిఎఫ్, జెవివి తదితర ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పాఠ్యాంశాల తొలగింపు, పూర్వపరాలు, పర్యవసానాలు అనే అంశంపై ఆనం రోటరీ హాల్లో సోమవారం సదస్సు నిర్వహించారు. యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు జయకర్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో లక్ష్మణరావు మాట్లాడుతూ విద్యా రంగంలో కీలక పాత్ర పోషిస్తున్న ఎన్‌సిఇఆర్‌టి ఎస్‌సిఆర్‌టి, యుజిసి తదితర పరిశోధనా సంస్థల ప్రత్యేకతను వివరించారు. ముఖ్యంగా సివిల్ సర్వీసెస్, గ్రూప్స్, నీట్ వంటి పరీక్షలకు ఎన్‌సిఇఆర్‌టి సిలబస్ కీలక పాత్ర పోషిస్తుందన్నారు. ఫలితంగా అత్యధిక మంది విద్యార్థులు ఆ పాఠ్యపుస్తకాలని అభ్యసిస్తుంటారని వివరించారు. అటువంటి ఎన్‌సిఇఆర్‌టి ఇటీవల పదో తరగతిలో పలు పాఠ్యాంశాలను రద్దు చేస్తున్నట్లు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేశారు. విద్యార్థులకు సిలబస్ భారమైనందున ఆ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపిందని అన్నారు. పదో తరగతిలో డార్విన్ నిర్వచించిన జీవ పరిణామ సిద్ధాంతాన్ని, మౌలానా అబుల్ కలాం ఆజాద్ గురించి, 11వ తరగతిలో జమ్మూ కాశ్మీర్ విలీనం, ఆర్‌ఎస్‌ఎస్ నిషేధం, గోద్రాలో జరిగిన అల్లర్లు, డెమొక్రటిక్ పాలిటిక్స్, మొగల్ చక్రవర్తుల చరిత్ర వంటి అంశాలను ప్రస్తావించే పాఠ్యాంశాలను తొలగించారని అన్నారు. వీటన్నిటి వెనుక ఉన్న నేపథ్యాన్ని ఒక్కొక్కటిగా వివరించారు. ఆర్‌ఎస్‌ఎస్ భావజాలానికి ప్రతికూలంగా ఉన్న పాఠ్యాంశాలను తొలగించారని తెలిపారు. మాజీ ప్రధాని వాజ్‌పేయి ప్రభుత్వంలో పాఠ్యాంశాల తొలగింపు ప్రక్రియకు ప్రయత్నం జరిగిందని గుర్తు చేశారు. ఆ నిర్ణయం తీసుకున్న కొద్ది కాలానికి ఆ ప్రభుత్వాలు మారాయని అన్నారు. బసవరాజు బొమ్మై ప్రభుత్వం కర్ణాటకలోనూ చేసిన ప్రయత్నాన్ని అక్కడ ప్రజలు తగిన రీతిలో బుద్ధి చెప్పారని అన్నారు. ప్రస్తుత ముఖ్యమంత్రి తొలగించిన పాఠ్యాంశాలను పునరుద్ధరిస్తామని ప్రకటించడం స్వాగతించదగిన దన్నారు. భారతదేశ చరిత్ర లౌకిక పునాదులపై ఆధారపడి ఉందని అన్నారు. పలు చరిత్రకారులను ప్రస్తావిస్తూ వారి రచనలను వివరించారు. మోడీ అమిత్ షా నాయకత్వంలో గోద్రాలో జరిగిన హింస మత ఉన్మాదానికి ఒక ఉదాహరణగా చెప్పారు. చరిత్ర అంటే గతాన్ని విశ్లేషించి వర్తమానానికి అన్వయించుకుని భవిష్యత్తును నిర్మించుకోవడం అని అన్నారు. ప్రపంచంలో ఏ సమస్య పరిష్కారానికైనా తొలుత చరిత్రను తెలుసుకుంటేనే సమస్య పరిష్కార సాధ్యమన్నారు. భారతదేశ చరిత్రను వక్రీకరించేలా బిజెపి ప్రభుత్వం తన భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తుందని చెప్పారు. దీనిలో భాగంగానే విద్యార్థుల పాఠ్యాంశాల తొలగింపు, కాశ్మీర్ ఫైల్స్, కేరళ స్టోరీ వంటి సినిమాల్లో ప్రోత్సహించి ప్రజల మధ్య మరింత విభజన పెంచేలా వ్యవహరిస్తుందన్నారు. స్వాతంత్ర ఉద్యమం స్ఫూర్తిని ఈ సందర్భంగా వివరించారు. కుల మతాలకు అతీతంగా ఐక్యంగా జరిగిన ఈ పోరాటాన్ని విచ్ఛిన్నం చేసేందుకు బ్రిటిష్ ప్రభుత్వం అనుసరించిన విభజించు-పాలించు అనే నినాదాన్ని ప్రస్తుత బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్ఐసి యూనియన్ ఆలిండియా నాయకులు సతీష్, నాయకులు పిఎస్ఎన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో మాట్లాడుతున్న ఎంఎల్‌సి లక్ష్మణరావు

రోడ్డు మధ్య విద్యుత్ పోల్స్ తొలగించాలి

ప్రజాశక్తి-నిడదవోలు

సుబ్బరాజు పేట డాక్టర్ బిఆర్ అంబేద్కర్ నగర్ చివరి వీధిలో కొత్తగా వేసిన సిమెంట్ రోడ్డు మధ్యలో ఉన్న ఎలక్ట్రికల్ పోల్స్ వెంటనే తొలగించాలని కెవిపిఎస్ నాయకులు జువ్వల రాంబాబు డిమాండ్ చేశారు. మున్సిపల్ అధికారులు ఇటీవల కాలంలో సిమెంట్ రోడ్ వేశారు. వేసే సమయంలో రోడ్ మధ్యలో కరెంట్ స్తంభాలను తొలగించకుండానే రోడ్ ఎలా వేస్తారని ఆయన ప్రశ్నించారు. రాత్రి సమయాల్లో విద్యుత్ కోత వున్న సమయంలో రోడ్ పై వాహనాలు వెళితే పోల్స్ కనపడక ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, ప్రజలు తొలగించమని కోరి మూడు నెలలు కావస్తున్నా ఇంత వరకు అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోలేదని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చదలవాడ శ్రీనివాసరావు, డొంకా రమేష్, కోవిద నాగమణి తదితరులు పాల్గొన్నారు.

గ్రామస్తులతో కలిసి ఆందోళన చేస్తున్న రాంబాబు

ఫార్మా కంపెనీ నిర్మాణంపై అభ్యంతరం

ప్రజాశక్తి-గోపాలపురం

సగ్గొండ గ్రామపంచాయతీ వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఫార్మా కంపెనీ నిర్మాణంపై సోమవారం సర్పంచ్ ఎండపల్లి శేఖర్ బాబు, పంచాయతీ కార్యదర్శి అనురాధ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. నూతనంగా నిర్మిస్తున్న బల్క్ పరిశ్రమపై ప్రజాభిప్రాయాలు తెలిపారు. ఈ పరిశ్రమ నిర్మాణానికి పలువురు సానుకూలంగానూ మరికొందరు వ్యతిరేకంగాను గ్రామస్తులు మాట్లాడారు. గ్రామ సమీపంలో ఏర్పాటు చేస్తున్న ఫార్మా కంపెనీ నిర్మాణంకు వ్యతిరేకంగా ప్రజలు పలు అభ్యంతరాలు తెలిపారు. దీనిపై ఫోన్‌లో జాయింట్ కలెక్టర్ తేజ్ భరత్ దష్టికి తీసుకువెళ్లగా ఫ్యాక్టరీ నిర్మాణంపై అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా ఇవ్వాలని దానిపై పరిశీలన చేపడతామని జెసి తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ శేఖర్ బాబు మాట్లాడుతూ భావితరాలకు మంచి పర్యావరణం అందించేందుకు ప్లాస్టిక్ ను నిషేధించాలని చెట్లను పెంచాలని కోరారు. సిఐ అనుసూరి శ్రీనివాసరావు, దేవరపల్లి ఎస్ఐ శ్రీహరి, గోపాలపురం ఎస్ఐ కె.రామకృష్ణ పాల్గొన్నారు.

గ్రామసభలో మాట్లాడుతున్న పోలీసు అధికారులు

పల్ల వెంకన్న ట్రస్ట్ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-కడియం

సామాజిక సేవా కార్యక్రమాల్లో పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ సేవలు అభినందనీయమని రాజమహేంద్రవరం రూరల్ వైసిపి కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ అన్నారు. కడియపులంక పూల మార్కెట్ సెంటర్లో సోమవారం వన మహర్షి పల్లవెంకన్న 87వ జయంతి వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు పల్ల సత్యనారాయణ మూర్తి, పల్ల సుబ్రమణ్యం, గణపతి సోదరుల ఆధ్వర్యంలో చందన చేతుల మీదుగా మండలంలోని 9 ప్రభుత్వ పాఠశాలకు క్రీడా పరికరాల కిట్లను అందించారు. ఇటీవల విడుదలైన పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మొదటి, ద్వితీయ, తతీయ ర్యాంకులు సాధించిన విద్యార్థులకు నగదు పారితోషికాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నర్సరీ రంగంలో దేశవ్యాప్త కీర్తి గడిచిన పల్ల వెంకన్న చిరస్మరణీయులని పేర్కొన్నారు. ఆయన జ్ఞాపకార్థం పల్ల వెంకన్న చారిటబుల్ ట్రస్ట్ చేస్తున్న సేవలను కొనియాడారు. కోటి మొక్కల ఉద్యమంతో పాటు, కడియం మండలంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలను చారిటబుల్ ట్రస్ట్ నిర్వహించిందని తెలిపారు. తొలుత పల్ల వెంకన్న విగ్రహానికి చందనతో పాటు నర్సరీ రైతులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కడియం నర్సరీమేన్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు పుల్లా ఆంజనేయులు, నర్సరీ రైతులు తాడాల చక్రవర్తి, ఈలి గోపాలం, వారా రాము, సొసైటీ బ్యాంక్ చైర్మన్ తిరుమలశెట్టి శ్రీనివాసు, న్యాయవాది తోరాటి వసంతరావు, ట్రస్ట్ సభ్యులు పాటంశెట్టి శ్రీనివాస్, పల్ల వెంకటేష్, వినయ్, ఎంఇఒ లజపతి రాయ్, చిలుకూరి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే ధ్యేయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఎసి, ఎస్‌టి, బిసి మైనార్టీ విద్యార్థులదరూ సంపూర్ణ అక్షరాస్యత సాధించడమే లక్ష్యంగా కషి చేస్తున్నామని దళిత గిరిజన సంఘాల నాయకులు పేర్కొన్నారు. సోమవారం స్థానిక 13వ డివిజన్ అంబేద్కర్ నగర్లో మాజీ కార్పొరేటర్ కప్పల వెలుగు కుమారి ఆధ్వర్యంలో విద్యార్థులకు విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కప్పల వెలుగు కుమారి, తాళ్లూరి బాబు రాజేంద్రప్రసాద్, కోరుకొండ చిరంజీవి మాట్లాడుతూ కేరళ రాష్ట్రంలో సంపూర్ణ అక్షరాస్యత సాధించినట్లే రాష్ట్రంలో కూడా ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనార్టీ విద్యార్థులంతా అక్షరాస్యత సాధించాలని పిలుపు ఇచ్చారు. ఈ విద్యా సంవత్సరంలో పేద బాల బాలికలను ప్రభుత్వ పాఠశాలలు, వసతి గహాల్లో చేర్పించాలని పిలుపునిచ్చారు. 2023-24 విద్యా సంవత్సరం నుంచి మీ దగ్గరలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. మూడో తరగతి నుంచి పీజీ వరకు పేద బాల బాలికలకు ప్రభుత్వం హాస్టల్స్ సదుపాయం కల్పించిందన్నారు. ఆ విద్యార్థుల జీవితాలతో వెలుగు నింపేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. బాల కార్మికులు లేని సమాజం కోసం అంబేద్కర్ కలలు కన్నారని ఆయన ఆశయ సాధన కోసం పేదలకు ఉచిత విద్య అందించాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలు, వసతి గహాల్లో అనేక సదుపాయాలు కల్పించారని వివరించారు. ఈ కార్యక్రమంలో సమంతపు గన్నియ్య, పాము బాబూరావు, టి.ప్రశాంతి, బొర్రా చిన్నిబాబు, కోరుకొండ మురళి, వార్డెన్ సుధాకర్, తారా లక్ష్మీసుధ తదితరులు పాల్గొన్నారు.

మట్టి నమూనాల సేకరణ

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలో 18 రైతు భరోసా కేంద్రాల నుంచి 36 మట్టి నమూనాలు సేకరించినట్టు మండల వ్యవసాయ శాఖ అధికారి కె.వేణుగోపాలకష్ణ తెలిపారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని రైతుల పొలాల్లో మట్టిని సేకరించి మట్టి పరీక్ష కేంద్రం రాజమహేంద్రవరం పంపించామని ఆయన తెలిపారు. మట్టిలోని నత్రజని, భాస్వరం, పొటాష్ ఎరువులు సాంద్రతను పరీక్షించి వాటి యొక్క ఫలితాలను రైతులకు అందిస్తామని తెలిపారు.

ట్రైనీ ఎస్‌పి పోలీస్ స్టేషన్ సందర్శన

ప్రజాశక్తి చాగల్లు

చాగల్లు పోలీస్ స్టేషన్‌ను సోమవారం ట్రైనీ ఎస్‌పి పంకజ్ కుమార్ మీనా సందర్శించారు. డిఎస్‌పి విఎస్ఎన్ వర్మ మాట్లాడుతూ శిక్షణలో భాగంగా చాగల్లు పోలీస్ స్టేషన్‌ను ఆయన సందర్శించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో చాగల్లు ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ పాల్గొన్నారు.

దారవరంలో జనసేన శంఖారావం

ప్రజాశక్తి-చాగల్లు

చాగల్లు మండలం దారవరం గ్రామంలో సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో శంఖారావం పాదయాత్ర కొవ్వూరు మాజీ ఎంఎల్ఎ టివి.రామారావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయత్రి వెంకటేశ్వరరావు జక్కల శ్రీనివాస్, గంట కృష్ణ, ఉప్పులూరు చిరంజీవి, జిట్టి బంగారయ్య, గంద్రోతు పవన్, కొప్పాక విజయ్ కుమార్, కల్లేపల్లి ప్రభాత్, చౌటుపల్లి శివ పాల్గొన్నారు. కారింకి పవన్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు.

కొవ్వూరులో జన్ బాగిదారీ

ప్రజాశక్తి-కొవ్వూరు రూరల్

భారత దేశంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న జన్ బాగిదారీ కార్యక్రమంలో భాగంగా ఈ నెల 15వ తారీకు వరకు రకరకాల కార్యక్రమాలు రూపొందించినట్టు జిల్లా నైపుణ్యాధికారి ఎం.కొండల రావు తెలిపారు. అందులో భాగంగా సోమవారం స్కిల్ హబ్‌లో మొక్కలు నాటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కిల్ హబ్ శిక్షణ సిబ్బంది సస్య, శిక్షణ పొందుతున్న విద్యార్థులు ప్రియాంక, మాధవి, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరా పునరుద్ధరణకు చర్యలు

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

గాలికి తెగిపోయిన విద్యుత్ వైర్లు, కూలిపోయిన స్తంభాల ఏర్పాటు పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేస్తున్నట్టు ఎలక్ట్రికల్ ఎఇ ఎన్.దొరబాబు సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి అకస్మాత్తుగా వీచిన భారీ గాలులకు, చెట్లు తెగిపడి, విద్యుత్ వైర్లు, స్తంభాలు నేలకొరిగాయి. దీంతోపాటు ట్రాన్స్ఫర్మర్లు పాక్షికంగా స్తంభాలతో సహా దెబ్బతినగా, వ్యవసాయ ట్రాన్స్ఫర్మర్లు ఆరు కాలిపోయినట్లు ఎఇ తెలిపారు. దీని కారణంగా మండలంలో గత 24 గంటలుగా విద్యుత్ కోత ఏర్పడింది. గ్రామాలు అంధకారమయ్యాయి. అర్ధరాత్రి దాటిన తర్వాత కొన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా పునరుద్ధరించినప్పటికీ, మండల కేంద్రంలో ఇంకా పనులు నిర్వహించాల్సి ఉందన్నారు.

పనులను పరిశీలిస్తున్న ఎఇ

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

పర్యావరణాన్ని పరిరక్షించు కోవాలని పలువురు పిలుపు ఇచ్చారు. సోమ వారం పలుచోట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

రాజమహేంద్రవరం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో వేమగిరిలోని దివ్యాంగుల ప్రాంగణంలో నిర్వహించిన కార్యక్రమంలో రెండవ అదనపు సీనియర్ సివిల్ జడ్జి బి.పద్మ పాల్గొని మాట్లాడారు. పర్యావరణాన్ని పరిరక్షించడంలో అందిరి పాత్రా కీలకమన్నారు. ఎవరో వస్తారు ఏదో చేస్తారని కాక అందరూ మనది అనే భావనతో బాధ్యతగా వ్యవహరించాలన్నారు. పర్యావరణ సమతుల్యత లోపించడం వల్ల రోజు రోజుకూ అధిక ఉష్ణోగ్రతలు ప్రకృతి వైపరీత్యాలు సంభవిస్తున్నాయన్నారు. వీటిని నివారించ డానికి అందరూ తప్పనిసరిగా మొక్కలు నాటాలని, వాటిని శ్రద్ధగా పెంచాలన్నారు. అనంతరం న్యాయమూర్తి పద్మ మొక్కలు నాటారు. **సీతానగరం** కస్తూర్బాగాంధీ ఆశ్రమంలో రెడ్ క్రాస్ సంస్థ ఆధ్వర్యంలో మెక్కలు నాటారు. ఆత్మ కమిటీ చైర్మన్ డాక్టర్ బాబు మాట్లాడారు. **గోకవరం** పంచాయతీలో కార్యదర్శి టి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవం వేడుకలు నిర్వహించారు. సిబ్బందితో ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ **చాగల్లు** పంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచ్ ఉన్నమట్ల మనశ్శాంతి మొక్కలు నాటారు.

అతిసార నివారణ పక్షోత్సవాలు ప్రారంభం

ప్రజాశక్తి-నల్లజర్ల

అయిదేళ్ల లోపు చిన్నారులు అతిసార బారిన పడకుండా తీసుకోవాల్సిన నివారణ చర్యలు గురించి ప్రజలను అప్రమత్తం చేసేందుకు నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి వైద్య ఉద్యోగులు పూనుకున్నారు. ఈ నెల 5 వ తేదీ నుంచి 17 వ తేదీ వరకూ వైరల్ డయేరియా నివారణ పక్షోత్సవాలను చేయాలన్న ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం నల్లజర్ల మండలంలోని పలు గ్రామాల్లో విస్తత స్థాయిలో అవగాహన కార్యక్రమాలను ప్రారంభించారు. నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న వైద్యాధికారి డాక్టర్ మహ్మద్ సీరాజ్ ఉద్దీన్ మాట్లాడుతూ, వేసవిలో నుంచి సీజన్ మారే సమయమైన మే, జూన్ నెలల్లో ఎక్కువగా పిల్లలు నీళ్ల విరోచనాలు, అతిసార బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయన్నారు. ఈ పరిస్థితి దష్ట్యా పిల్లల తల్లితండ్రులకు వైరల్ డయేరియాపై అవగాహన కల్పించడమే కాక చిన్నారులకు తక్షణ వైద్య సేవలు అందించేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. నల్లజర్ల ప్రభుత్వాసుపత్రి కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ కలిదిండి వెంకట చంద్రశేఖరరాజు మాట్లాడుతూ, ప్రస్తుత పరిస్థితుల్లో ప్రభుత్వాసుపత్రి దగ్గర, గ్రామాల్లో విలేజ్ హెల్త్ క్లినిక్‌ల దగ్గర ఒఆర్ఎస్, జింక్ కార్నర్లు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలి

ప్రజాశక్తి - సీతానగరం

సోమవారం జగనన్న కాలనీలపై మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ కె.రమేష్ అధ్యక్షతన సమీక్ష సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా ప్రత్యేక అధికారి శ్రీనివాస్ హాజరయ్యారు. జగనన్న కాలనీలపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దష్టి పెట్టిన సందర్భంలో త్వరితగతిన నిర్దేశించిన ఇళ్ల నిర్మాణం పూర్తి కాని సందర్భంగా ఇళ్ల నిర్మాణం పూర్తి చేయాలని సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టెంట్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు ఇతర అధికారులు పాల్గొన్నారు.

టిడిపి కార్యకర్తకు ఆదిరెడ్డి సాయం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఇటీవల జరిగిన ఒక రైలు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన టిడిపి కార్యకర్తకు పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సాయం అందించారు. స్థానిక 15వ డివిజన్ రెహమత్ నగర్ ప్రాంతానికి చెందిన సతీష్ ఇటీవల రైలు ప్రమాదానికి గురయ్యాడు. ఈ ప్రమాదంలో ఆ యువకుడు తన రెండు చేతులను కోల్పోయాడు. విషయం తెలుసుకున్న ఆదిరెడ్డి వాసు ఆ యువకుడి కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం తమ భవానీ ఛారిటబుల్ ట్రస్టు తరపున ఆర్థిక సహాయం అందచేశారు. కష్టాల్లో ఉన్న పార్టీ కార్యకర్తలను ఆదుకునేందుకు తెలుగుదేశం పార్టీ, తన భవానీ ఛారిటబుల్ ట్రస్టు నిత్యం అందుబాటులో ఉంటామన్నారు.

ఉండ్రాజవరం అభివృద్ధికి ప్రత్యేక కృషి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

పరిపాలన వ్యవస్థను గ్రామస్థాయి నుంచి ప్రజలకు అందుబాటులోకి తీసుకు రావాలన్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి లక్ష్య సాధనలో భాగంగా, గ్రామస్థాయిలో వివిధ వ్యవస్థల నిర్మాణ కార్యక్రమాలు చేపట్టినట్లు నిడదవోలు ఎంఎల్ఎ జి.శ్రీనివాస్ నాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రం ఉండ్రాజవరంలో రూ.1.25 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా కేంద్రాలు ఉండ్రజవరం-1,2,3, గ్రామ సచివాలయం, వెల్‌నెస్ సెంటర్లను ఆయన సోమవారం ప్రారంభించి మాట్లాడారు. ఎంఎల్ఎగా గెలిచిన నాటి నుండి ఉండ్రాజవరం గ్రామంలో మొత్తం రూ.4.07 కోట్లతో రోడ్లు, డ్రైన్లు, భవనాల నిర్మించామని తెలిపారు. పాఠశాలలను రూ.1.36 కోట్లతో అభివృద్ధి చేస్తున్నామన్నారు. జలజీవన్ మిషన్ పథకం ద్వారా సుమారుగా రూ.6.50 కోట్ల రూపాయలతో ఓవర్ హెడ్ ట్యాంక్‌లు, ఇంటిటికీ కుళాయి పైపులైన్ పనులు ప్రారంభించినట్లు తెలిపారు. ఉండ్రాజవరం గ్రామాభివద్ధికి ప్రత్యేక కషిచేస్తానన్నారు. తనను గెలిపించిన ప్రజలకు సేవచేస్తానని, కులమతాలు, పార్టీలు చూడకుండా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తానన్నారు.

గ్రామాలకు మొబైల్ వాటర్ ట్యాంకర్లు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

చాలా గ్రామాల్లో ప్రజలకు మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, ఈ సమస్య పరిష్కారానికి మొబైల్ వాటర్ ట్యాంకర్లను అందజేస్తున్నట్లు ఎంపీ మార్గాని భరత్ రామ్ తెలిపారు. సోమవారం ఈ ట్యాంకర్లకు నగరంలోని దేవీ చౌక్ వద్ద ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ భరత్ మాట్లాడుతూ సుమారు రూ.కోటీ 45 లక్షల వ్యయంతో 15 మొబైల్ వాటర్ ట్యాంకర్స్ కొనుగోలు చేసినట్టు తెలిపారు. వాస్తవానికి మే మొదటి వారంలోనే ఇవి రావాలని, కొన్ని సాంకేతిక కారణాలతో జాప్యమైందని చెప్పారు. రాజమండ్రి అర్బన్‌కు 3, రాజమండ్రి రూరల్, అనపర్తి, కొవ్వూరు, నిడదవోలు, రాజానగరం, గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గాలకు రెండేసి చొప్పున ఈ మొబైల్ వాటర్ ట్యాంకర్స్ అందజేయనున్నట్టు ఎంపీ తెలిపారు. ఆయా నియోజకవర్గాలలో ఏయే గ్రామాల్లో సాంకేతిక సమస్యల కారణంగా మంచినీటి సమస్య నెలకొందో ఆ గ్రామాలకు ఈ ట్యాంకర్ల ద్వారా మంచినీటిని సరఫరా చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ నగర అధ్యక్షుడు అడపా శ్రీహరి, సంకిస భవానీ ప్రియ, మార్గాని సురేష్, మింది నాగేంద్ర, బర్రే కొండబాబు, నక్కా నగేష్, ఎన్‌వి.శ్రీనివాస్, మార్తి లక్ష్మి, మజ్జి అప్పారావు, కాటమ్ రజనీకాంత్, యర్రా ప్రసాద్, వార్డు ఇన్చార్జులు ప్రసాదుల హరినాథ్, ముప్పన శ్రీను, తాతబ్బాయి, నామన వాసు, దుర్వాసుల సత్యనారాయణ, ఎంహెచ్ఒ వినూత్న, ఇఇ కనకారావు పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఉరేసుకుని వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

మండలంలోని అంగరకు చెందిన కందిబట్ల త్రిమూర్తులు(32) సోమవారం టేకి శివారులోని పశువుల పాకలో ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అంగర ఎస్ఐ చంటి తెలిపిన వివరాల మేరకు మద్యానికి బానిసయ్యాడు. మానసిక బాధతో ఉరివేసుకున్నాడు. వెల్డింగు పని చేసుకుంటూ జీవనం సాగించే త్రిమూర్తులకు భార్య , ఇద్దరు చిన్నారులు ఉన్నారు. దీనిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మండపేట ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు ఎస్ఐ చంటి తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి - సీతానగరం

సోమవారం సాయంత్రం రఘుదేవపురం గ్రామానికి చెందిన వ్యక్తి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వివరాలు ఇలా ఉన్నాయి. రఘుదేవపురం పంచాయతీ రవీంద్ర కాలనీకి చెందిన బోకరి సూర్యారావు(63) రఘుదేవపురం సెంటర్‌కు బయలు దేరాడు. వెనుక నుంచి బైకు ఢీకొనడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు హుటాహుటిన రఘుదేవపురంలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. అప్పటికే మరణించారని వైద్యులు తెలిపారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుండెపోటుతో ఉపాధి కూలీ మృతి

ప్రజాశక్తి - తాళ్లపూడి

మండలంలోని మలకపల్లి గ్రామానికి చెందిన ఉపాధి కూలీ కె.రాజారావు(50) సోమవారం గుండెపోటుతో మృతి చెందాడని ఇన్‌చార్జి ఎపిపి శ్రీనివాస్ తెలిపారు. రాజారావు ఉపాధి పని చేస్తుండగా హఠాత్తుగా పడిపోయాడని, వైద్యం కోసం తరలించే లోపే మతి చెందాడని తెలిపారు. మతి చెందిన రాజారావుకి ప్రభుత్వపరంగా ఆర్థిక సహకారం అందించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. మతునికి భార్య ముగ్గురు కుమారులు ఉన్నారు. కూలీ మృతికి ఎంపిపి జొన్నకూటి పోసిరాజు సంతాపం ప్రకటించారు.

ఊబిలో కూరుకుపోయి మత్స్యకారుడు మృతి

ప్రజాశక్తి - తాళ్లరేవు

మండలం తాళ్లరేవు పంచాయతీ పెంకె వారి పేటకు చెందిన మత్స్యకారుడు మాతా బాలకృష్ణ(39) ఊబిలో కూరుకుపోయి మృతి చెందాడని పోలీసులు తెలిపారు. కోరంగి ఆత్రేయపాయలో వేటకు వెళ్లిన బాలకష్ణ ప్రమాదవశాత్తూ నీటిలో పడి ఊబిలో కూరుకుపోయి మరణించినట్లు పేర్కొన్నారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కోరింగ్ ఎస్ఐ పి.శ్రీనివాస్‌కుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

100 లీటర్ల బెల్లపు ఊట ధ్వంసం

ప్రజాశక్తి - పెద్దాపురం

రాజపూడిలో ఎస్ఇబి సిఐ కెవి.స్వామి ఆధ్వర్యంలో సిబ్బంది నిర్వహించిన దాడుల్లో సారా తయారీకి సిద్ధంగా ఉంచిన 100 లీటర్ల బెల్లపు ఊటను ధ్వంసం చేసినట్లు ఎక్సైజ్ ఎస్ఐ వై.నాగేంద్రకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా గోపాల్‌నగర్‌లో నిర్వహించిన పరివర్తన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. మత్తు పదార్థాల అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పించామన్నారు.

30 లీటర్ల సారాతో వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి - గండేపల్లి

గండేపల్లి మండలం సుబ్బయ్యమ్మ పేటకు వెళ్లే దారిలో తాళ్లూరు గ్రామానికి చెందిన ఉరిమిటి వీరబాబు 30 లీటర్ల సారాయి తరలిస్తూ పోలీసులకు పట్టుబడ్డాడు. గండేపల్లి ఎస్ఐ అతన్ని అరెస్టు చేశారు. 30 లీటర్ల సారా, బైకును స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశారు. పెద్దాపురం కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించారు.

స్వాధీనం చేసుకున్న బియ్యం వ్యాన్‌తో అధికారులు

2 వేల మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి -మామిడికుదురు

మామిడికుదురు మండలం నగరం సమీపంలో టాటా ఏస్ వాహనంలో తరలిస్తున్న 2వేల మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని అధికారులు సోమవారం స్వాధీనం చేసుకున్నారు. రాజోలు మండలం ములికిపల్లి చెందిన ఆడబాల సూర్య చంద్ర(అబ్బు) ఆదేశాల మేరకు సఖినేటిపల్లి మండలం మోరిపాడు గ్రామానికి చెందిన వాహన డ్రైవర్ శ్రీచాట్ల నవీన్ ఈ బియ్యాన్ని ములికిపల్లికి తరలిస్తున్నాడు. బియ్యం రవాణాకు సంబంధించి సరైన బిల్లులు లేనందున సివిల్ సప్లయీస్ అధికారులు, వాహనాన్ని అందులో గల 2 వేల మెట్రిక్ టన్నుల పిడిఎస్ బియ్యాన్ని సీజ్ చేసి 6ఎ కేసు నమోదు చేశారు. వాహన డ్రైవరు, బియ్యం యజమానిలపై క్రిమినల్ కేసు నమోదు కోసం మామిడికుదురు పోలీసులకు సిఫార్సు చేశారు. ఇన్‌ఛార్జి రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారి కె.కుమార్ మాట్లాడుతూ రాజమహేంద్రవరం రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పరిధిలోని మూడు జిల్లాలలో పిడిఎస్ బియ్యం అక్రమ నిల్వలు,అక్రమ రవాణా పై నిరంతరం నిఘా కొనసాగుతుందన్నారు. ఈ తనికీల్లో కార్యాలయ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి, జియాలజిస్ట్ లక్ష్మీనారాయణ, కానిస్టేబుల్స్ లోవరాజు, కిషోర్, రెవెన్యూ సివిల్ సప్లయీస్ అధికారులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

క్రికెట్ టోర్నీ ప్రారంభం

యానాం డిస్ట్రిక్ట్ క్రికెట్ అసోసియేషన్(వైడిసిఎ) ఆధ్వర్యంలో క్యాప్ టి12 సూపర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ - 2023 సోమవారం ఘనంగా ప్రారంభమైంది. స్థానిక మెట్టకూరు ప్రభుత్వ హైస్కూల్ క్రీడా మైదానంలో ఈ టోర్నీని నిర్వహిస్తున్నారు. పిఇటిలు ఈ టోర్నీని ప్రారంభించారు. మొదటిరోజు మూడు మ్యాచ్‌లు నిర్వహించగా అగ్ని లయన్స్, అంబేద్కర్ లెవెన్స్, సి సోల్జర్స్ టీములు గెలుపొందాయని అసోసియేషన్ అధ్యక్షుడు పంతగడ సుమన్ బాబు తెలిపారు.

కంటి ఆపరేషన్లు చేయించుకున్న యానాం వాసులు

90 మందికి కంటి ఆపరేషన్లు

స్థానిక ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ చొరవతో 90 మందికి కంటి ఆపరేషన్లు జరిగాయి. ఒఎన్‌జిసి సంస్థ ద్వారా గిరియంపేట,దరియాలతిప్ప, కనకకాలపేటల్లో కంటి వైద్యశిబిరాలు నిర్వహించారు. అందులో 90 మందిని నేత్ర శస్త్రచికిత్సలు అవరమని గుర్తించారు. రాజమహేంద్రవరం పరమహంస యోగానంద నేత్రాలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వారికి కంటి ఆపరేషన్లు జరిగాయి. వారు సోమవారం ఇంటికి చేరుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎంఎల్ఎ అశోక్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

బాపనయ్యకు నివాళులర్పిస్తున్న ఆర్ఎఒ మునిస్వామి తదితరులు

బాపనయ్యకు ఘన నివాళి

ప్రజాశక్తి - యానాం

మేయర్‌గా పనిచేసిన బెజవాడ పెద బాపనయ్యానాయుడు వర్ధంతిని సమాచార శాఖ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఫెర్రీ రోడ్‌లో ఉన్న ఆయన విగ్రహానికి ఆర్ఎఒ మునిస్వామి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బెజవాడ నిరంజన్, బాపనయ్య నాయుడు కుటుంబ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

మొక్కలు నాటుతున్న గోపి, ప్రిన్సిపల్ తదితరులు

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

భారత ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో స్థానిక ఐటిఐ కళాశాలలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన అధికారి తిర్రి గోపి, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్, ప్రిన్సిపల్ చింతపల్లి కృష్ణసుధాకర్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. నెహ్రూ యువ కేంద్ర యువజన అధికారి తిర్రి గోపి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని 30కి పైగా మొక్కలు నాటామన్నారు. మే 18 నుంచి జూన్ 5 వరకు మిషన్ లైఫ్, లైఫ్ స్టైల్ ఫర్ ఎన్విరాన్మెంట్ కార్యక్రమంలో భాగంగా అవగాహన సదస్సులు నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బందితో పాటు 40 మంది వాలంటీర్లు పాల్గొన్నారన్నారు.

రక్తదానం చేస్తున్న మల్లాడి అభిమానులు

96 మంది రక్తదానం

పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు 60వ పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక బెజవాడ గార్డెన్స్‌లో అగ్నికుల క్షత్రియ కళ్యాణ మండపంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 96 మంది రక్తదానం చేశారు. ఎన్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్ ఆధ్వర్యంలో ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఆర్ఎఒ ఆర్.మునిస్వామి ముఖ్యఅతిథిగా పాల్గొని రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. మొదటగా ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్ రక్తదానం చేశారు. దాతలకు మల్లాడి కృష్ణారావు చేతుల మీదుగా సర్టిఫికెట్లు అందజేశారు.

ఘనంగా 'నల్లమిల్లి' సమ్మేళనం

ప్రజాశక్తి - గండేపల్లి

'నల్లమిల్లి' ఇంటి పేరుతో ఉన్న 2,468 మంది సోమవారం ఒక్కచోట కలిశారు. సూరంపాలెంలోని ఆదిత్య విద్యాసంస్థల ప్రాంగణం ఈ అపూర్వ కలయికకు వేదికైంది. ఇందులో భాగంగా 'విశ్వవిఖ్యాత నల్లమిల్లి' పుస్తక ఆవిష్కరణ జరిగింది. తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ ప్రతినిధులు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. 'ఒకే మొదటి పేరు ఒకే చివరి పేరు గల అతిపెద్ద గేదరింగ్'గా గుర్తించి ప్రొవిజినల్ రికార్డ్ సర్టిఫికెట్‌ను అందజేశారు. త్వరలోనే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్, లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు, వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్‌లో స్థానం కోసం దరఖాస్తులు పంపామనికార్యక్రమ అధ్యక్షుడు నల్లమిల్లి బుచ్చిరెడ్డి తెలిపారు. వివిధ ప్రాంతాల్లో నివశిస్తున్నవారంతా ఒక్కచోటికి చేరడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో కాకినాడ ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్‌రెడ్డి, మాజీ ఎంఎల్ఎ ఆదిత్య విద్యాసంస్థల అధినేత డాక్టర్ నల్లమిల్లి శేషారెడ్డి, ప్రముఖ రచయిత, సినీ దర్శకులు నల్లమిల్లి వంశీ, సినీ హీరో నల్లమిల్లి సుభాష్, హైదరాబాద్ మెట్రో రైల్ ఎమ్‌డి ఎన్‌విఎస్.రెడ్డి, విజయవాడ మెట్రో రైల్వే ఎమ్‌డి నల్లమిల్లి పెద రామకృష్ణారెడ్డి, రెడ్డి అసోసియేషన్ ఉపాధ్యక్షులు నల్లమిల్లి మాచారెడ్డి, ఆదిత్య విద్యాసంస్థల వైస్ చైర్మన్ డాక్టర్ నల్లమిల్లి సతీష్‌రెడ్డి పాల్గొన్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న నల్లమిల్లి శేషారెడ్డి తదితరులు

జల్‌జీవన్ పనులను వేగవంతం చేయాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ జిల్లాలో జల్ జీవన్ మిషన్ పనుల వేగవంతంగా పూర్తి చేయాలని కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లా గ్రామీణ నీటి సరఫరా విభాగం అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ కోర్టు హాల్లో జల్ జీవన్ మిషన్‌పై జెసి ఇలాక్కియాతో కలిసి ఆమె సమీక్ష నిర్వహించారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద చేపట్టిన పనులు, పురోగతి తదితర అంశాలపై చర్చించారు. ప్రతి ఇంటికి మంచినీటి కుళాయిని అందుబాటులోకి తెచ్చే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్-హర్ ఘర్ జల్ కార్యక్రమం ప్రారంభమైందన్నారు. జిల్లాలో జల్ జీవన్ మిషన్ కింద రూ.407.65 కోట్ల అంచనాతో 874 పనులు మంజూరయ్యాయని తెలిపారు. ఇప్పటికే చాలా వరకు పనులు జరిగాయన్నారు. మిగిలిన పనులకు టెండర్ల ప్రక్రియ పూర్తిచేసి పనుల ప్రారంభానికి చర్యలు తీసుకోవాలన్నారు.పీ సమావేశంలో గ్రామీణ నీటి సరఫరా ఎస్ఇ ఎం.శ్రీనివాస్, గ్రామీణ నీటి సరఫరా ఇంజినీరింగ్ అధికారులు హాజరయ్యారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికాశుక్లా

నేడు సర్పంచుల ఉమ్మడి జిల్లా సదస్సు

ప్రజాశక్తి - కాకినాడ

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా సర్పంచుల సంఘం సదస్సు కాకినాడలో మంగళవారం జరుగుతుందని కాకినాడ జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు కాకర శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ ఛాంబర్ అధ్యక్షులు వైవిబి.రాజేంద్రప్రసాద్, ఆంధ్రప్రదేశ్ సర్పంచుల సంఘం అధ్యక్షులు వానపల్లి లక్ష్మీముత్యాలరావు పాల్గొంటారన్నారు. జిల్లాలోని సర్పంచులు పడుతున్న ఇబ్బందులు, బకాయిల నిధుల మళ్లింపు, నరేగా నిధులు, సర్పంచుల అధికారాల తగ్గింపు, తదితర సమస్యలపై చర్చిస్తామన్నారు. వాలంటీర్లు, సచివాలయ వ్యవస్థతతో సర్పంచుల హక్కులు హరించేశారని, నిధులు కూడా విడుదల చేయకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో జరిగే సదస్సుల్లో భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. కాకినాడ నాగమల్లి తోట జంక్షన్ సమీపంలోగల ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డులో ఉన్న ఈ2 రెస్టారెంట్ ఎదురుగా ఉన్న సత్కళ వాహిని ఫంక్షన్ హాల్లో ఈ సదస్సు జరుగుతుందన్నారు. జిల్లా సర్పంచుల సంఘం నాయకులు బొబ్బ ప్రభాత్ కుమార్, ఎస్.బుచ్చిరాజు, సిహెచ్ హెలీనా, వి.జయసావిత్రి, ఎన్.శాంతకుమారి, జె.బాలరాజు, బి.రాజారావు, ఆర్.రమేష్, ఎం.దుర్గాప్రసాద్, జి .రాంబాబు తదితరులు పాల్గొంటారన్నారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

పెద్దాపురం : పాత పెద్దాపురం రహదారిలోని నాయీబ్రాహ్మణ కాలనీలో రూ.10 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులకు సోమవారం మున్సిపల్ వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణంలోని పేదలు నివశించే ప్రాంతాలో పలు అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. పనులను వేగంగా పూర్తిచేయాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ డిఇఇ ఆదినారాయణ, మున్సిపల్ కౌన్సిలర్లు విడదాసరి రాజా, సిమ్మ సూర్యావతి, కౌన్సిల్ కో-ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా ఉపాధి శిక్షణ అధికారిగా శ్రీనివాసరావు

కాకినాడ : కాకినాడ జిల్లా ఉపాధి, శిక్షణ అధికారిగా జి.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ఈ మేరకు ఆయన సోమవారం కలెక్టర్ డాక్టర కృతికాశుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయన గతంలో శ్రీకాకుళం జిల్లాలో పనిచేశారు. బదిలీల్లో భాగంగా కాకినాడ జిల్లాకు వచ్చారు.

పురుగుల మందు పిచికారీ జాగ్రత్తలు అవసరం

గండేపల్లి : పురుగుల మందు పిచికారీ చేసే సమయంలో రైతులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎఫ్ఎంసి కంపెనీ ప్రతినిధులు సూచించారు. మురారిలో సోమవారం ఈ మేరకు రైతులకు అవగాహన కల్పించారు. ఎఫ్ఎంసి ఆలిండియా అధ్యక్షులు రవి అన్నవారపు, కమర్షియల్ డైరెక్టర్ రత్నాకర్, డిజిఎంలు గోపినాథ్, ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, వ్యవసాయ శాఖ ఎడి గంగాధర్, ఎఒ సద్గురుమూర్తి, ఎంపిపి దొరబాబు పాల్గొన్నారు అనంతరం పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని దేవాలయం ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మురారి గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

మరిడమ్మకు రూ.2.98 లక్షల ఆదాయం

పెద్దాపురం : మరిడమ్మ ఆలయానికి హుండీల ద్వారా రూ.2,98,060 ఆదాయం సమకూరిందని ఆలయ అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామ్మోహనరావు తెలిపారు. సోమవారం దేవాదాయ శాఖ డివిజనల్ ఇన్‌స్పెక్టర్ చల్లా ఉదయబాబునాయుడు సమక్షంలో హుండీల ఆదాయాన్ని లెక్కించారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మాజీ, ఆలయ సిబ్బంది, స్వచ్ఛంద సేవకులు పాల్గొన్నారు.

సిఎం జగన్ హయాంలోనే సంక్షేమం

ఉప్పలగుప్తం : అన్ని వర్గాల ప్రజల ఇంటింటికి సంక్షేమ పథకాలు సిఎం జగన్ అందిస్తున్నారని మంత్రి పినిపే విశ్వరూప్ కుమారుడు డాక్టర్ పినిపే శ్రీకాంత్ అన్నారు. భీమనపల్లి పంచాయతీ తాడి చెరువుగట్టు, భట్టుపాలెంలో సోమవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో శ్రీకాంత్ పాల్గొన్నారు. ఆయన వెంట సర్పంచ్ పెయ్యల రాజ్ కుమార్, మాజీ ఎంపిపి శిరంగు సత్తిరాజు, వైస్ ఎంపిపి సాదే శ్రీనివాసరావు, వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి, డాక్టర్ వైఎస్ఆర్ హార్టికల్చర్ యూనివర్సిటీ బోర్డు సభ్యుడు జిన్నూరి వెంకటేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి మండల చైర్మన్ మానే శ్రీను, సొసైటీ చైర్మన్ సత్తిరాజు, నాయకులు పాల్గొన్నారు.

బోదె పనులు అడ్డగింత

ప్రజాశక్తి-అయినవిల్లి

మండలంలోని పొతుకుర్రులో బొంతు వారి పాలెంకు ఆనుకుని అక్రమంగా సాగు చేస్తున్న ఉప్పునీటి రొయ్యల చెరువుల నుంచి మురుగు పంట పొలాల్లోకి వదిలేయడాన్ని రైతులు సోమవారం అడ్డుకున్నారు. ఆక్వా సాగుదారులు పంట పొలాలు మధ్య నుంచి దౌర్జన్యంగా రైతులకు ఏ మాత్రం తెలియపరచకుండా జెసిబితో మురుగుబోది తవ్వకాలు సాగిస్తున్నారు. దీంతో రైతులు జెసిబిని అడ్డుకున్నారు. మురుగుబోది లేకుండా ఆక్వా సాగుకు అనుమతి ఎవ్వరిచ్చారని వారు ప్రశ్నించారు. ఉప్పునీటి రొయ్యల చెరువులను నిలుపుదల చేసి తమ పొలాలను రక్షించాలని రైతులు కోరుతున్నారు

పేదలకు పుస్తకాలు, దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి-రామచంద్రపురం

మున్సిపల్ కమిషనర్ శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం నిరుపేదలకు పుస్తకాలు దుప్పట్లు, దుస్తులు, ఆట వస్తువులు పంపిణీ చేశారు మేరీ లైఫ్, మేరీ షహర్ కార్యక్రమంలో భాగంగాఏర్పాటు చేసిన సెంటర్లల్లో మే 20 నుండి జూన్ 5 వరకూ సేకరించిన వివిధ వస్తువులను మున్సిపల్ చైర్‌పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి, వైసిపి పట్టణ కన్వీనర్ శ్రీధర్ కౌన్సిలర్లు పోతంశెట్టి శ్యామల గోపాల కష్ణ, పెంటపాటి దేవిశ్రీనివాసు ద్వారా పట్టణం లోని నిరుపేదలకు వీటిని అందజేశారు.

ప్రభుత్వ పాఠశాలలో 'జన్ బాగీదారీ'

ప్రజాశక్తి-మండపేట

సంగమేశ్వర కాలనీ ప్రాథమిక పాఠశాలలో హెచ్ఎం చిట్టూరి వెంకట శ్రీధర్ ఆధ్వర్యంలో జన్ బాగీదారి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులందరితో కలిసి మేళా నిర్వహించారు. తల్లిదండ్రులతో సమావేశాన్ని నిర్వహించారు. విద్యార్థులందరితో ర్యాలీ నిర్వహించారు. విద్యార్థులకు వివిధ అంశాల్లో పోటీలు నిర్వహించారు.

కౌలుసాగుకు బహిరంగ వేలం

ప్రజాశక్తి-మండపేట

మండపేట నాళం చిన భీమయ్య సత్రంకు చెందిన మండలంలోని ఏడిద గ్రామంలోని భూమికి ఈ నెల 8న బహిరంగ వేలం వేయనున్నట్టు సత్రం ధర్మకర్త ఎన్‌కెఎస్‌కె.సుబ్రహ్మణ్యం తెలిపారు. మరిన్ని వివరాలకు మండపేట సత్రం కార్యాలయంలో సంప్రదించాలన్నారు.

సాగుదార్లకు రుణాలపై అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

రాష్ట్ర ప్రభుత్వం జిల్లాలో పైలెట్ ప్రాజెక్ట్‌గా వ్యవసాయ సాగుదారులకుకు అందించే రుణాలపై సోమవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కొప్పిసెట్టి వెంకట రమణ అధ్యక్షతన గ్రామ వ్యవసాయ సహాయకులు కర్రి శ్రీ రామచంద్రమూర్తి ఆధ్వర్యంలో రైతు భరోసా కేంద్రం వద్ద మండల వ్యవసాయ అధికారి బి.రవి, డిప్యూటీ తహశీల్దార్ మురళీకష్ణ మాట్లాడారు. కౌలు రైతులకు వ్యవసాయ నిపుణులుగా వ్యవసాయేతర రుణాలు ఇవ్వడంపై పైలెట్ ప్రాజెక్టుగా మండలంలో దంగేరు గ్రామాన్ని తీసుకున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు సుబ్రమణ్యం, వంశీ, వరప్రసాద్, గ్రామ కౌలురైతులు పాల్గొన్నారు.

In The Court Of The Principal Senior Civil Judge :: Kakinada
O.S.No. 23/2023

Between:
Sappa Naveen Kumar
...Plaintiff

AND

Kollabathula Surya Kumara Raja Babu, S/o. Raja Rao, aged 65 Yrs, Rtd. Lecturer, Ganga Towers, Gandhinagar, Kakinada.
...Defendant

పై నెంబరు కేసులో మీకెన్నిసార్లు నోటీసులు శ్రీ కోర్టు వారి ద్వారా పంపిననూ తీసుకొనక తప్పించుకు తిరుగుచున్నారు. మీహాజరు నిమిత్తం **ది.22-06-2023న వాయిదా అయి ఉన్నది. కావున ఆరోజు ఉదయం గం॥ 10:30 ని॥లకు మీరు స్వయంగా గాని, మీ ప్లీడరు ద్వారా గాని పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై మీ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పై కేసు మీ పరోక్షమున తీర్మానించబడును.**

(By Order Of The Court)
A.V.CH.S.S.MURTHY
A.SATYAVATHI
A.SIDHVI RAMANA KASHYAP
Advocates, D.No.67-3-13/A, Ashok Nagar, Kakinada.
Cell: 98483 38335

సిఎలో వీరబాబుకు 46వ ర్యాంకు

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

జాతీయ స్థాయిలో ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అండ్ మేనేజ్మెంట్ అకౌంట్స్ వారు నిర్వహించిన తుది పరీక్షల్లో రూరల్ మండలం జనుపల్లి గ్రామానికి చెందిన కొలిశెట్టి వీరబాబు ఆలిండియా 46వ ర్యాంకు సాధించాడు. ఈ సందర్భంగా కలకత్తాలో 64వ వార్షికోత్సవ సభలో పశ్చిమ బెంగాల్ గవర్నర్ డాక్టర్ సివి.ఆనంద్ బోస్ ద్వారా గౌరవ పురస్కారాన్ని అందుకున్నాడు. బందావనం కాలేజ్ ఆఫ్ కామర్స్ అండ్ ఆర్ట్స్ నూజివీడు కళాశాల అధ్యాపకులు అభినందన సభను ఏర్పాటు చేసి ర్యాంకు సాధించిన వీరబాబుకు ప్రిన్సిపల్, అధ్యాపకులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. కళాశాల ఫౌండర్ రవికుమార్ మాట్లాడుతూ కళాశాలలో విద్యార్థిగా కష్టపడి చదివి ర్యాంకు సాధించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. ఈ కోర్సు చేసిన అభ్యర్థులు ఉభయ గోదావరి జిల్లాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని వారికి మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు.

తండ్రిని చూడాల్సిందే...

నెలకు ఒక్కొక్కరు రూ.2వేలు ఇవ్వాలని పిల్లలకు ట్రిబ్యూనల్ ఆదేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

ఆస్తిని రాయించుకుని అనంతరం తండ్రిని వదిలేసిన కేసులో వృద్ధునికి అనుకూలంగా వృద్ధుల ట్రిబ్యునల్ తీర్పు నిచ్చింది. ఒక్కొక్కరు తండ్రికి రూ.2వేలు ఇవ్వాలని ఆదేశించింది. పెద్దాపురం డివిజన్ కిర్లంపూడి మండలం గోనేడకు చెందిన నీలం నాగన్నదొర తన భూమిని నలుగురు కొడుకులు, కుమార్తెకు రాసి ఇచ్చాడు. అనంతరం నాగన్నదొర బాగోగులు చూడకుండా వదిలేశారు. దీంతో నాగన్నదొర వద్దులు, తల్లిదండ్రుల ట్రిబ్యూనల్‌ను ఆశ్రయించాడు. దీనిపై సోమవారం ఆర్‌డిఒ కార్యాలయంలో ఆర్‌డిఒ, డివిజన్ మెజిస్ట్రేట్ జె.సీతారామారావు ఆధ్వర్యంలో పిల్లలను పిలిపించి విచారణ జరిపారు. ఈ విచారణలో నలుగురు కొడుకులు, కూతురు ప్రతి నెలా ఒక్కొక్కరు రూ.2వేలు చొప్పున తండ్రికి ఇవ్వాలని, అందుకు అంగీకరించకపోతే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రతినెల 10వ తేదీలోగా ఈ మొత్తాన్ని అందించేందుకు పిల్లలు అంగీకరించారు. ఈ విచారణలోకౌన్సిలింగ్ అధికారి భళ్లమూడి సూర్యనారాయణమూర్తి పాల్గొన్నారు.

పాత వస్తువుల అందజేత

ప్రజాశక్తి కాకినాడరూరల్

బోట్ క్లబ్ ఉద్యానవనంలో నగర పాలక సంస్థ నిర్వహిస్తున్న స్టాల్‌కు కోరమండల్ మహిళా క్లబ్ ఆధ్వర్యంలో సేకరించిన పాత వస్తువులను సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా క్లబ్ కార్యదర్శి మల్లీశ్వరి మాట్లాడుతూ ఘన వ్యర్థాలను డంపింగ్ యార్డులో వేయడం వల్ల వాతావరణం కాలుష్యమవుతందన్నారు. పనికిరాని వస్తువులను సేకరించి రీసైకిలింగ్‌కు వినియోగించడం హర్షణీయమన్నారు. ఆ దిశగా ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని' మేరీ లైఫ్ మేరా స్వచ్ఛ షహర్' కార్యక్రమంలో భాగంగా పాత వస్తువులను సేకరించి అందించామన్నారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీసృజన, అంజుమ్, మోహినికుమారి, శ్రీదేవి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

డ్రైవింగ్ లైసెన్స్ పోయినది

పెసంగి దుర్గాప్రసాద్, తండ్రి: కొండలరావు, గిరియంపేట, యానాంకు చెందిన నా యొక్క **Dl.No. Y2004/024** నెంబరు గల డ్రైవింగ్ లైసెన్స్ పడిపోయినది. కావున ఎదరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసుకు తెలపగలరు.

పెసంగి దుర్గా ప్రసాద్
తండ్రి: కొండలరావు,
గిరియాంపేట, యానాం.
సెల్: 94941 27657

మార్కులిస్ట్ పోయినది

కనకాలపేట (యానాం) సంబంధించిన పొన్నామండ భానుశ్రీ, తండ్రి: పొన్నామండ కాశి మహేశ్వరరావు అను నా 10వ తరగతి ఒరిజినల్ సర్టిఫికెట్ రి.నెం. 2108113550 తీసుకుని ది. 26-05-2023వ తేదీన యానాం నుండి కాకినాడ ఆటోలో వెళ్ళుచుండగా పోయినది. కావున ఎవరికైనా దొరికిన ఎడల ఈ క్రింది అడ్రసునందు సంప్రదించగలరు.

పొన్నామండ భానుశ్రీ
తండ్రి: కాశి మహేశ్వరరావు, డో.నెం.10-01-020,
ఫిషర్ మేన్ పేట, కనకాలపేట, యానాం.
సెల్: 90007 48860

In The Court Of The 1st Additional Senior Civil Judge :: Kakinada
I.P.No. 13/2023

Between:
1) Muggulla Jai Balaji, C/o. Eswara Vara Prasad, D.No. 88-02-07/305, Sai Rahul Heights, 3rd Floor, Flat No. 305, Near B.V.R.Sir Convention, Gadalamma Nagar, Rajamahendravaram.
2) Muggulla Ganga bhavani, C/o. Jai balaji, D.No. 88-02-07/305, Sai Rahul Heights, 3rd Floor, Flat No. 305, Near B.V.R.Sir Convention, Gadalamma Nagar, Rajamahendravaram.
...Petitioners

AND

Chilla Venkata Reddy and 10 Others ***...Respondents***

To: Respondents:
1) Chilla Venkata Reddy, S/o. Ramana, Aged 39 Years, R/o. Near YSR Statue, Mummidivari Street, Suryaraopeta, Kakinada.
2) Pedapudi Durga Prasad, S/o. Pedapudi Suryanarayana, Aged 36 Years, R/o. Kameswar Nagar, Ramakrishnarao Peta, Kakinada.
3) Bokam Sriteja, S/o. (Late) Leela Venkata Krishna, Aged 28 Years, R/o. D.No.42-6-27, 2nd Street, Kothapeta, Rajahmundry.
4) Pampana Peddiraju Babu, S/o. Chinna, Aged 33 Years, R/o. Vidyat Colony Beside Subrahmanya Swamy Temple, Near Delta Hospital, Rajahmundry.
5) Vemuri Veera Gangadhar Ravi Kumar, S/o. (Late) Veera Venkata Satyanarayana, Flat No.303, Third Floor, Om Sri Towers, Near Narayana School, Mandapeta.
6) Mullapudi Venkata Ramana, S/o. Brahmanandam, Aged 56 Years, D.Block, First Flor, Bridge County, Rajanagaram, Near GIET College, Rajahmundry.
7) Maddireddi Satyanarayana, S/o. Subbarao, Aged 54 Years, R/o. Punyakshetram Village, Near Post Office, Beside Electrical Shop, Rajanagaram Mandal.
8) Mohammad Thair Ali, S/o. Akbar Ali, Aged 59 Years, R/o. D.No. 15-20-17, 18th Ward, Pasupuleti Street, Bhimavaram, W.G.Dist.
9) Turakapalli Prem Kumar, S/o. T.Picha Rao, Aged 46 Years, R/o. D.No. 115-13-112, Raja Rajeswari Nagar, 4th Lane, Konthamuru Village, Rajahmundry.
10) Annaluri Karthik, S/o. Prabhakar Rao, Aged 40 Years, R/o. D.No. 10-36-8/6, Janathapet, Second Lane South, Near Nawab Building, Kavali, Nellore.
11) Tatakuntala Balaram, Aged 37 Years, R/o. D.No. 2-4-250, Sivapuri Colony, Manikonda, Hyderabad.

సదరు పై నెంబరు పిటీషనులో పిటీషనర్స్ తమను ఇన్సాల్వెంట్సుగా డిక్లేర్ చేయమని కోరుచూ పై కోర్టు వారి ఎదుట పిటీషను దాఖలు చేసియున్నారు. కావున సదరు పిటీషనులో చూపించిన క్రెడిటార్స్ కాక మరియు ఇతర బాకీదారులు ఎవరైనా ఉన్నచో పై శ్రీ కోర్టు వారి ఎదుట **ది.30-06-2023 తేదీన ఉదయం 10:30 ని॥లకు స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వారా గాని హాజరై ఏమైనా ఆక్షేపణలు ఉన్నచో తెలియపరచుకొనవలెను.**

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
K.V.S.V.LAKSHMAJI RAO (VENU)
Advocate, D.No.6-1-9/1, Suryaraopeta, Kakinada. Cell: 98662 11196

రైలు ప్రమాద మృతులకు నివాళి

ప్రజాశక్తి - అంబాజీపేట

ఒడిశా ఘోర రైలు ప్రమాద ఘటనలో మృతులకు పి.గన్నవరం సిఐ ప్రశాంత్ కుమార్ ఆధ్వర్యంలో అంబాజీపేట నాలుగు రోడ్ల సెంటర్‌లో సోమవారం ఘనంగ నివాళులర్పించారు. అఖిలపక్ష నాయకులతో కలసి కొవ్వొత్తులతో ర్యాలీ ని.ర్వహించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం సెల్: 94900 99189